# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 23 జూన్ 2025 సంపుటి: 15, సంచిక: 77, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పహల్గామ్ దాడిలో నిందితుల గుర్తింపు

లష్కరే సభ్యులుగా గుర్తింపు

నిందితులపై యూఏపీఏ సెక్షన్ 19 కింద కేసు నమోదు



2

## పంచాయతీ ఉద్యోగుల జేఏసీ ఆవిర్భావం



జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా మామిడాల నర్సింహులు

2

# అణ్వాయుధాల వైపు... ముస్లిం దేశాల మొగ్గు

ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని, బ్లాక్‌మెయిల్‌ను ఎదుర్కోవడానికి ముస్లిం దేశాల ఐక్యత

మధ్య ప్రాత్యంలో యుద్ధం వస్తే 60 లక్షల మంది భారతీయుల భద్రతపై ఆందోళన

ఇజ్రాయెల్ అణ్వాయుధాల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు

తీవ్రంగా స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

అమెరికా దాడులతో అరబ్, ముస్లిం దేశాలు అణ్వాయుధాల వైపు మొగ్గుతాయని అభిప్రాయం ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడుల పట్ల ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఇది అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి (ఐరాస) చార్టర్‌ను పూర్తిగా ఉల్లంఘించడమేనని ధ్వజమెత్తారు. గాజాలో పాలస్తీనియన్లపై జరుగుతున్న మారణ హోమాన్ని కప్పిపుచ్చేందుకే అమెరికా ఈ దాడులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ దాడులతో ఇరాన్ తన అణు

..మిగతా 2లో

## సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు

అమరావతి జూన్ 22 (నిఘా న్యూస్)



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి షాక్ తగిలింది. సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష సజ్జల రామకృష్ణారెడ్డిపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. అమరావతి రాజధాని మహిళలపై సజ్జల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కంభంపాటి శిరీష పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే సజ్జలపై క్రిమినల్ కేసు నమోదైంది.



## కేసీఆర్ దర్శకత్వంలోనే ఫోన్ ట్యాపింగ్

ట్యాపింగ్ బాధితుల జాబితా బయట పెట్టాలి

దోషులు ఎంతటి వారైనా జైలు జీవితం ఖాయం

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లదే పూర్తి బాధ్యత అని, వారి ప్రమేయం, కనుసన్నలతోనే ఈ మొత్తం వ్యవహారం

..మిగతా 2లో

## పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలు

ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడులు

ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ

చర్చలు, దౌత్య మార్గాల్లో శాంతిని పునరుద్ధరించాలన్న ప్రధాని మోదీ

2

# కేసీఆర్ కుటుంబాన్ని... రక్షిస్తున్న కాంగ్రెస్

## సీబీఐ విచారణ జరపాలన్న రాహుల్ గాంధీ ఆదేశాలు బేఖాతరు

- అవినీతి బీఆర్ఎస్‌ను మా పార్టీ దరిదాపుల్లోకి రానివ్వం
- కాళేశ్వరంపై మాట మార్చిన కేసీఆర్
- నాడు అంతా తానేనని విర్రవీగారు
- స్వయంగా ప్రధాని చెప్పారు, కేసీర్ కుటుంబానికి ఏటీఎం కాళేశ్వరం అని
- కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలి



ఎన్డీఎస్ఏ పార్లమెంట్‌లో ఆమోదించిన సంస్థ... కేసీఆర్ లెక్క తాగి ఏది పడితే అది రాసే సంస్థ కాదు

కరీంనగర్ జూన్ 22 (నిఘా న్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపీపై విష ప్రచారం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "కాళేశ్వరం విషయంలో మా స్టాండ్ వెరీ క్లియర్. ప్రధానమంత్రి మోదీ చెప్పిన మాటలే బీజేపీ విధానం. 12 ఏళ్లు ప్రధానిగా నీతివంతమైన పాలన అందిస్తున్న మోదీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని చెప్పారు. అదే మా బీజేపీ స్టాండ్. ఆ ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా డిమాండ్. ఇందులో మరోదానికి తావులేదు"అని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల

..మిగతా 2లో



మూతపడిన బొగ్గు గనులను...

## మున్సిపాలిటీకి అప్పగించండి

మూడు ప్రక్కలా ఏజెన్సీ భూములు

మరో పక్క సింగరేణి భూములు

పట్టణ పరిమితి పెరగక పోవడంతో అభివృద్ధి పనులు శూన్యం

ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో ఇల్లందు అభివృద్ధి జరగాలి

మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్

ఇల్లందు జూన్ 22 (నిఘా న్యూస్)

ఇల్లందు పట్టణ ఏక్త హౌస్ ఆఫీస్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ, ఇల్లందు ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్ కృషితో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి జరగాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న ఇల్లందు పట్టణంలో మున్సిపాలిటీ పరిధి చుట్టూ మూడు ప్రక్కల ఏజెన్సీ భూములు ఉండగా.మరో పక్క సింగరేణి భూములు ఉన్నందున పట్టణ పరిధి పెంచాలన్న అభివృద్ధి జరగాలన్న ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయిందన్నారు. ఇల్లందు

..మిగతా 2లో

## పరిపాలన చేతకాక... చేతులెత్తేసిన రేవంత్



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అసంతృప్తి

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

ధనిక రాష్ట్రంగా మొదలైన తెలంగాణ. లక్షల కోట్లు అప్పుల పాలైందని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే, ఒక కుటుంబం బారినపడి బలి అయ్యిందని మండిపడ్డారు. అవినీతి పాలనతో, దోపిడితో, కుంభకోణాలతో, అహంకారంతో, కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దెబ్బ తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీని ఏ రకంగా పని చేసిందో మనం చూశామని కిషన్‌రెడ్డి

..మిగతా 2లో

## సన్న బియ్యాన్ని కొంటున్న రేషన్ డీలర్లు?

కిలో 12 రూపాయల నుండి 15 వరకు ఇస్తామని బేరసారాలు

మాఫియాతో డీలర్ల కుమ్మక్కు ప్రభుత్వ ఆశయానికి పంగ నామాలు

హైదరాబాద్‌లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

ఆహార భద్రత కార్డుదారులతో డీలర్ల బేరసారాలు

రేషన్ దుకాణాల వద్దే విక్రయాలు అక్కడికక్కడే డబ్బుల చెల్లింపు



2

## మున్నూరు కాపుల పేర్ల చివర పటేల్‌గా సవరణ చేయాలి

మున్నూరు కాపుల రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం (పటేల్స్) అధ్యక్షునిగా కొండా దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా జెవిఆర్



2

## ముహూర్తం కోసం రెవెన్యూ అధికారుల ఎదురుచూపులు

- ప్రభుత్వ స్థలంలో అక్రమ లే అవుట్‌తో 18 ప్లాట్ల అమ్మకం
- బోర్డు పెట్టేందుకు మీన మేషాలు లెక్కిస్తున్న ఎమ్మార్వో
- మేడిపల్లి మండలంలో రెవెన్యూ అధికారుల తీరు మహా దారుణం
- హెచ్ఎండిఏ మద్దతుతో బోర్డు ఏర్పాటుకు కృషి: ఎమ్మార్వో



2

# కేసీఆర్ కుటుంబాన్ని... రక్షిస్తున్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...



ప్రాజెక్టును రూ. 1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందన్నారు. కాళేశ్వరంతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిందని, బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని కొంత మంది విష ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఆయనతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా కూడా మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరపాలన్నదే బీజేపీ విధానం. అంతేతప్ప ఊసరవెల్లి మాదిరిగా విధానాలు మార్చుకునే పార్టీ బీజేపీ కానే కాదు. 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోదీ ఏ ఆధారాల్లేకుండా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని చెబుతారా,చెప్పరు కదా. మీరే ఆలోచించండి. అంతెందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ఇప్పుడు నేను కేంద్ర మంత్రిని. అయినా నా స్టాండ్ మారుతుందా, బీజేపీ స్టాండే నా స్టాండ్. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ కు భిన్నంగా మా పార్టీ నాయకులు ఎవరూ మాట్లాడినా తప్పే. వాళ్ల విషయం హైకమాండ్ చూసుకుంటది. కాళేశ్వరం ముమ్మాటికీ పూర్తిగా అవినీతిమయమైన ప్రాజెక్టు. 38 వేల కోట్ల ప్రాజెక్టును 1.2 లక్షల కోట్ల అంచనాలు పెంచి కేసీఆర్ దోచుకున్నది ముమ్మాటికీ నిజం. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇగ కేసీఆర్ కుటుంబం ఏ స్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గం. నేనడుగుతున్నా కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. గత ఎన్నికల్లో కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పారు కదా. కాంగ్రెస్సే ఇప్పుడు అధికారంలో ఉంది కదా, మరి సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదు. సమాధానం చెప్పాలి. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై మాకు నమ్మకం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలన్నదే మా ప్రధాన డిమాండ్. నిజానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కానేకాదు. సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు నాణేనికి బొమ్మా బొరుసులాంటివి. కేసీఆర్ కు రేవంత్ రెడ్డి రక్షణ కవచంగా మారారు. అందుకే కేసీఆర్ పై ఎన్ని అవినీతి ఆరోపణలున్నా, కేసులు పెట్టినా ఆయనను మాత్రం అరెస్ట్ చేయకుండా కాపాడుతున్నారు. ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థమైనయ్. అందుకే 'అందరికీ ఇచ్చాం అవకాశం ఇక బీజేపీకి ఇద్దాం అధికారం' అనే నిర్ణయానికి వచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేనందునే డిజైన్ ను మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధం. తుమ్మిడిహట్టి దగ్గర 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని సాక్షాత్తు సీడబ్ల్యూసీయే రిపోర్ట్ ఇచ్చింది. గత 33 ఏళ్ల కాలాన్ని(1986 నుండి 2013 వరకు) పరిగణలోకి సైంటిఫిక్ గా లెక్కకట్టి మరీ చెప్పింది కదా. నా దగ్గర రిపోర్ట్ కాపీ ఉంది. కావాలంటే వాళ్లకు పంపుతా. చదువుకోమనండి. తుమ్మడి హట్టి దగ్గర ప్రాజెక్టు కడితే 38 వేల కోట్లతోనే పూర్తయతది. కానీ కేసీఆర్ కుటుంబానికి కమీషన్లు రావు. అందుకే కాళేశ్వరం పేరుతో డిజైన్ ను మార్చి 38 వేల కోట్ల ప్రాజెక్టును లక్షా 20 వేల కోట్లకు పెంచి ఏటీఎంలా వాడుకున్నరు. నేషనల్ సేఫ్టీ అథారిటీ డ్యాం(ఎన్డీఎస్ఏ) అంటే ఏమనుకుంటున్నరు. కేసీఆర్ లెక్క తాగి ఏది పడితే అది రాసే సంస్థ కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం పార్లమెంట్ ఆమోదించి ఏర్పాటు చేసిన అథారిటీ ఇది. ఎన్డీఎస్ స్వతంత్ర్యపైనే బురద చల్లుతారా ఇగ కేసీఆర్ అయితే తనకు తానే పెద్ద ఇంజనీర్ పెద్ద డాక్టర్ అని పదేపదే చెప్పుకున్నడు కదా. కరోనా వస్తే పారాసిటమాల్ వేసుకుంటే చాలని చెప్పిండు కదా. తుపాకీ రాముడి టోపీ పెట్టుకుని చేతిలో కట్టె పట్టుకుని పెద్ద ఇంజనీర్ లెక్క ఫోజులు కొట్టిండు కదా అసలు కేసీఆర్ పాలనలో మంత్రులకు విలువందా. కేసీఆర్ కు తలూపడంతప్ప మంత్రులు ఏనాడైనా ఆయనవద్ద మాట్లాడే సాహసం కూడా చేశారా. కాళేశ్వరంసహా అన్ని నిర్ణయాలు కేసీఆర్ ఒక్కడే సొంతంగా తీసుకున్నాడన్నది నిజం. ఆ మాట కేసీఆరే చాలా సార్లు చెప్పిండు కదా. నదులకు నడక నేర్పింది కేసీఆరేనని ఆ కుటుంబమంతా మాట్లాడింది కదా. ఇయాళ ఎందుకు మాట మారుస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయం నాది కాదని ఎందుకు తోక ముడుస్తున్నారు.

## పంచాయతీ ఉద్యోగుల జేపీసీ ఆవిర్భావం

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఐదు సంఘాలు, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం, తెలంగాణ గ్రామపంచాయతీ కారోబర్ల సిబ్బంది యూనియన్, కారోబార్స్ అండ్ బిల్ కలెక్టర్ యూనియన్, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యునెటెడ్ అసోసియేషన్, బీఆర్టీయూ అధ్యక్షతన జేపీసీ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జేపీసీ చైర్మన్ గా మామిడాల నర్సింహులు, వైస్ చైర్మన్గా బింగి గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కే.నాయుడు, కార్యదర్శిగా ఓరుగంటి రఘు, చాతల్ల సదానందం. గూని గంగారాం, కోశాధికారిగా సాదుల శ్రీకాంత్, పిల్లి రవి, ప్రచార కార్యదర్శిగా ఎండి. యాకూబ్ పాషా, సీహెచ్.మల్లాచారి, పి.బాలరాజు, మీడియా ఇంచార్జి తేలుకంటి మురళి, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్.యజ్ఞనారాయణ, సాదుల శ్రీకాంత్, రత్నాపురం పద్మారావు, మామిడాల నర్సింహులు, ఎం.శ్రీధర్, సి.బాలరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. పాత పద్ధతినే కొనసాగించి జీవో.51 నుంచి కారోబార్లకు,బిల్ కలెక్టర్లకు మినహాయింపు ఇవ్వాలన్నారు. కారోబర్లందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలన్నారు. సీనియార్టీ ప్రకారంగా కారోబర్లందరిని రెగ్యులర్ చేయాలన్నారు. గ్రీన్ ఛానెల్ ద్వారా అన్ని కేటగిరీల ఉద్యోగులకు సఫాయి. కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రిషన్, పంపు ఆపరేటర్, ట్రాక్టర్ డ్రైవర్, కామాటి లకు ప్రతినెల జీతాలు చెల్లించాలన్నారు.

## పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ జూన్ 22 (నిఘా న్యూస్)

ఇరాన్‌పై అమెరికా భీకర దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిపోతుండడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించి, దౌత్యపరమైన చర్యల ద్వారా శాంతిని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నేడు ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ పెజెష్కియాన్‌తో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితిపై మేమిద్దరం వివరంగా చర్చించుకున్నాం. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ముందుకు సాగాలని తెలిపాను. ప్రస్తుత పరిస్థితుల్లో అదే మెరుగైన మార్గమని తెలిపారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వం త్వరగా పునరుద్ధరించాలని స్పష్టం చేశాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా, అనూహ్య రీతిలో అమెరికా ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై బాంబు దాడులు చేయడం గమనార్హం. ఈ దాడులు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతిస్పందనలకు దారితీశాయి. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలోని తమ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇది "క్రూరమైన సైనిక దాడి" అని, అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను స్థూలంగా ఉల్లంఘించడమేనని అభివర్ణించింది. ఈ దాడుల నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ)ను ఇరాన్ కోరింది.

## మూతపడిన బొగ్గు గనులను... మున్సిపాలిటీకి అప్పగించండి

మొదటి పేజీ తరువాయి...

ఓపెన్ కాస్ట్,29 డీప్, జీకే -5, బొగ్గు నిక్షేపాలు వెలికితీయడం అయిపోయినందున సింగరేణి సంస్థ మూతబడిన గనులను మట్టితో నింపి భవిష్యత్తు అవసరాలకు వినియోగం అయ్యేలా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేసుకునేలా మున్సిపాలిటీకి అప్పగించాలన్నారు. పట్టణ పరిధి పెంచేలా విస్తరణ జరిగేలా సర్వే జరగాలన్నారు. ఫారెస్ట్ గ్రౌండ్ స్థలాన్ని న్యాయస్థానం నిర్మాణానికి కాకుండా ఏజెన్సీ ప్రాంతమైన ఇక్కడ క్రీడాకారుల కోసం స్థానిక యువత, విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు వినియోగం అయ్యేలా చూడాలన్నారు. తమ హయాంలో 120 కోట్ల అభివృద్ధి పనులు తీసుకువచ్చి ఇల్లందు పట్టణ అభివృద్ధికి కృషి చేశామన్నారు. 373 జీవో అనుసంధానం చేసి జీవో 224 ప్రకారం పట్టణంలో 2024 వరకు నిర్మాణాలు నిర్మించుకున్న వారికి లోన్లు వచ్చేలా చూడాలన్నారు. ఇల్లందు ప్రాంతంలో భూమి రెగ్యులేషన్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. దీనికి పరిష్కారం పట్టణ క్రమబద్ధీకరణ జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శివకుమార్, బాణాల శ్రీనివాస్, కోడి రాజేందర్, శనిగరపు రమేష్, బండి సతీష్, మేకల నాగేష్, మున్నాఫ్, కంది సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన చేతకాక... చేతులెత్తేసిన రేవంత్

మొదటి పేజీ తరువాయి...

పేర్కొన్నారు. ఇక గడిచిన ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ఆ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసిందన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. అప్పులు ఇచ్చే వారు లేరని, తనను నమ్మే వాడు లేడని సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశాడన్నారు. పరిపాలన చేతకాక, హామాలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేతులెత్తేసిందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

## అణ్వాయుధాల వైపు... ముస్లిం దేశాల మొగ్గు

మొదటి పేజీ తరువాయి...



కార్యక్రమాన్ని ఆపుతుందని భావించడంలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో విలేకరుల తో మాట్లాడిన ఒవైసీ, అమెరికా చర్యలు కేవలం అంతర్జాతీయ చట్టాలు, ఐరాస చార్టర్‌ను మాత్రమే కాకుండా, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) అమెరికా రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నాయని అన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం, అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా ఏ దేశంపైనా యుద్ధం చేయరాదని ఆయన గుర్తుచేశారు. ఇజ్రాయెల్ అణ్వాయుధాల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని ఒవైసీ ప్రశ్నించారు. "700 నుంచి 800 అణు వార్‌హెడ్‌లు కలిగి, ఎన్‌పీటీపై సంతకం చేయని, ఐఏఈఏ (అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ) ఇన్‌స్పెక్టర్లను అనుమతించని ఇజ్రాయెల్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు" అని ఆయన అన్నారు. ఇరాన్ రాబోయే 5 నుంచి 10 సంవత్సరాలలో 90 శాతం యురేనియం శుద్ధి చేస్తుందని, ఇరాన్‌ను ఎవరూ ఆపలేరని, ఆ దేశం ఎన్‌పీటీ నుంచి వైదొలుగుతుందని కూడా ఆయన జోస్యం చెప్పారు. అమెరికా దాడుల నేపథ్యంలో, ఈ ప్రాంతంలోని అరబ్ ముస్లిం దేశాలు ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని, బ్లాక్‌మెయిల్ ను ఎదుర్కోవడానికి అణ్వాయుధాలను సమకూర్చుకోవాలని నిర్ణయించుకుంటాయని ఒవైసీ అభిప్రాయపడ్డారు.

## ముహూర్తం కోసం... రెవెన్యూ అధికారుల ఎదురుచూపులు

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

పీర్జాదిగూడలో సర్వే నంబర్ 62/1 ప్రభుత్వ స్థలాన్ని అక్రమ లే అవుట్ చేసి ప్లాట్లను విక్రయించిన వ్యవహారంపై తహసిల్దార్ నిర్లక్ష్యాన్ని స్థానికులు తీవ్రంగా విమర్శించారు. అమాయకులను ఎంచుకుని వారి నుండి లక్షలాది రూపాయలు తీసుకొని ప్లాట్లను విక్రయించిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ముహూర్తాల కోసం ఎదురు చూడటం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. సదరు లేఅవుట్ చేసిన వ్యక్తులతో పాటు ప్రభుత్వ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ పైన కేసులో నమోదు చేసి శిక్షించాల్సిన అవసరం ఉందని పీర్జాదిగూడ మున్సిపల్ ప్రజలు అభిప్రాయపడ్డారు. మేడిపల్లి మండల పరిధిలో వందల కోట్ల విలువ చేసే చెరువులు కుంటలతో పాటు పార్కు స్థలాలు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్న పట్టించుకునేవారు ఎక్కడని స్థానికులు ప్రశ్నించారు. ప్రభుత్వ స్థల పరిరక్షణ కోసం ఓ కానిస్టేబుల్ చేస్తున్నా పోరాటాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని గాయత్రి నగర్ లో రెవిన్యూ బోర్డులను పట్టపగలే తొలగించి ప్రహరీ గోడను కూల్చివేసి నిర్మాణాలు చేపడుతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. రెవిన్యూ యంత్రాంగం అవినీతి మయంగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దేవాలయం పేరుతో కోర్టు పరిధిలోని స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నా మౌనం వహించడం సహించరాని నేరమని ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలు వ్యాఖ్యానించారు. కాగా ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ వేసి విక్రయించిన వ్యవహారంపై మేడిపల్లి ఎమ్మార్వో వివరణ ఇస్తూ హెచ్ఎండిఏ సహకారంతో త్వరలోనే సదరు స్థలంలో ప్రభుత్వ బోర్డు పెడతామని వివరించారు.

## మున్నూరు కాపుల పేర్ల చివర పటేల్‌గా సవరణ చేయాలి

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర 33 జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు, సుమారు 500 మంది పాల్గొని రాష్ట్ర కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శిగా జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జె.వి.ఆర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ తరువాత రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రిగా అవకాశం కల్పించాలనీ, గెజిట్లో మున్నూరు కాపు పటేల్స్ చేర్చాలి అని తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ముఖ్యపాత్ర వహించిన మున్నూరు కాపులు తెలంగాణ రావడానికి తొలి మలిదశలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టంతో ఎన్నో విధాలుగా నష్టాలకోర్చి, స్వాతంత్రం వచ్చిన రోజు నుండి ఈనాటి వరకు మంత్రి మండలిలో గాని, పార్టీ పదవులు గాని ఇవ్వటం లేదని, మున్నూరు కాపులను గత పది సంవత్సరాలుగా తెలంగాణ వచ్చిన తర్వాత అవమానిస్తూ పార్టీలు తీసుకునే నిర్ణయానికి మున్నూరు కాపుల మనోభావాలు దెబ్బ తినటం జరిగిందని వాపోయారు. గత అసెంబ్లీ ఎలక్షన్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరు కాపులను చిన్న చూపు చూడటంతో మున్నూరు కాపులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందనీ అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ కొన్ని అగ్రకులాల పెద్దలు కక్ష సాధింపు చేసే విధంగా ప్రవర్తిస్తూ, అన్ని రంగాలలో మున్నూరు కాపులను అవమానిస్తూ పదవులకు దూరంగా ఉంచే విధంగా చేస్తున్నారనీ ఆరోపించారు. ఈ విధంగా చేస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి, స్థానిక సంస్థల ఎలక్షన్స్ లోపల మున్నూరు కాపులకి కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## పహల్గామ్ దాడిలో నిందితుల గుర్తింపు

హైదరాబాద్ జూన్ 22 (నిఘా న్యూస్)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక పురోగతి సాధించింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ ఘాతుకానికి పాల్పడింది పాకిస్థాన్‌కు చెందిన ముగ్గురు లష్కరే తోయిబా (ఎల్ఈటీ) ఉగ్రవాదులని ఎన్ఐఏ నిర్ధారించింది. వీరికి సహకరించిన ఇద్దరు స్థానికులు పర్వేజ్ అహ్మద్ జోతార్ (బట్‌కోట్, పహల్గామ్ నివాసి), బషీర్ అహ్మద్ జోతార్ (హిల్ పార్క్, పహల్గామ్ నివాసి) లను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. వారిని విచారించగా పహల్గామ్ దాడికి పాల్పడిన ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారని అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ జాతీయులని, నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన వారని ధ్రువీకరించారని చెప్పారు. దాడికి ముందు పర్వేజ్, బషీర్ ఉద్దేశపూర్వకంగానే హిల్ పార్క్‌లోని ఒక సీజనల్ గుడిసెలో (ధోక్) ఈ ముగ్గురు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారని పేర్కొన్నారు. వీరు ఉగ్రవాదులకు ఆహారం, వసతితో పాటు ఇతర లాజిస్టికల్ సహకారం కూడా అందించారని తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ)లోని సెక్షన్ 19 (ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించినందుకు శిక్ష కింద కేసు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు స్పష్టం చేశారు.

## కేసీఆర్ దర్శకత్వంలోనే ఫోన్ ట్యాపింగ్

మొదటి పేజీ తరువాయి...

నడిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని, దోషులు ఎంతటి వారైనా జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పలువురు పారిశ్రామికవేత్తల ఫోన్లను విచక్షణారహితంగా ట్యాప్ చేసిన పాపం బీఆర్ఎస్‌దే. కేవలం ప్రతిపక్షాలనే కాకుండా, సొంత పార్టీ నేతలను కూడా వారు వదల్లేదు. ఈ అక్రమ దందా అంతా కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలు, వారి ప్రమేయంతోనే జరిగిందని మేము బలంగా విశ్వసిస్తున్నాం అని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు గురైన బాధితుల పేర్లను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తక్షణమే బయటపెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని గౌడ్ స్పష్టం చేశారు.

## సన్న బియ్యాన్ని కొంటున్న రేషన్ డీలర్లు?

హైదరాబాద్ జూన్ 22(నిఘా న్యూస్)

హైదరాబాద్ మహానగరంలో రేషన్ మాఫియా మళ్లీ రెచ్చి పోతోంది. రేషన్ మాఫియా కొంతమంది డీలర్లతో కుమ్మక్కై ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని పక్కదారి పట్టిస్తుంది. గతంలో దొడ్డు బియ్యాన్ని రేషన్ మాఫియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తుందనే ఆరోపణలతో రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ ప్రక్రియను చేపట్టింది. అయితే రేషన్ మాఫియా ఈ సన్న బియ్యాన్ని సైతం డీలర్ల సహాయంతో కార్డుదారుల వద్ద కొనుగోలు చేసి నల్ల బజారుకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే కొందరు ఈ మాఫియా అవతారం ఎత్తి పేదల బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిఆర్ఓ పరిధిలోని తొమ్మిది సర్కిల్ లో ని 647 రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. దీంతో పెద్ద ఎత్తున కార్డుదారులు రేషన్ షాపులకు తరలివచ్చి సన్న బియ్యం తీసుకెళ్తున్నారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన సన్నబియ్యం ఇస్తుండడంతో కొందరు కార్డుదారులు పూర్తిస్థాయిలో బియ్యాన్ని తీసుకువెళుతున్నారు. అయితే ఈ కార్డుదారుల్లో చాలామంది నిరుపేదలు ఉండడంతో కొంతమంది డీలర్లు వారితో బేరసారాలకు దిగుతున్నారు. మీరు బియ్యం అమ్మితే కిలోకు రూ. 12 ఇస్తామంటూ డీలర్లు వారితో చెబుతున్నారు. దీంతో పేదరికం కారణంగా చాలామంది తమకు వచ్చిన బియ్యం లో కొంతవరకు డీలర్లకు అమ్ముకుంటూ డబ్బులు తీసుకుంటున్నారు. ఈ విధంగా డీలర్లు సేకరించిన బియ్యాన్ని రేషన్ మాఫియా ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ రీసైకిలింగ్ చేసి వాటిని బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సన్న బియ్యం పంపిణీ జరుగుతుండడంతో డీలర్ల పై పౌరసరఫరాల శాఖ అధికారుల నిఘా కొరవడింది. ఈ క్రమంలోనే కొంతమంది డీలర్లు బియ్యం మాఫియాతో చేతులు కలిపి ప్రభుత్వం పథకానికి తూట్లు పొడుస్తున్నట్లు విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో సన్న బియ్యం పంపిణీపై కూడా నీలినీడలు అలముకున్నాయి. ఈ వ్యవహారం సీక్రెట్ గా జరగడం లేదు బహిరంగంగా కార్డుదారులు అందరూ చూస్తుండగా బహిరంగంగా డీలర్లు సన్న బియ్యం కొనుగోలు చేయడం కనిపిస్తోంది. గతంలో దొడ్డు బియ్యం పంపిణీలో చోటు చేసుకున్న దందానే ప్రస్తుతం సన్నబియ్యంలో కూడా చోటు చేసుకుంటుంది. రేషన్ బియ్యాన్ని తిరిగి రిసైక్లింగ్ చేస్తూ మరింత మెరుగులు పెట్టి బహిరంగ మార్కెట్లో భారీగా విక్రయిస్తున్నారు. హైదరాబాదులో రేషన్ మాఫియాగా వ్యవహరిస్తున్న వ్యక్తులు ముఠాలుగా ఏర్పడి డీలర్లను లోబర్చుకుని మాకింత.. మీకింత అంటూ పథకానికి పంగనామాలు పెడుతున్నారు. రేషన్ బియ్యం విక్రయిస్తే కార్డులను రద్దు చేస్తామని, అక్రమాలకు పాల్పడే డీలర్ లు సంబంధించిన డీలర్ షిప్ రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్న కొందరు డీలర్లు మాత్రం మాఫి యాతో కుమ్మక్కై ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# కుక్కునూరు పిఎస్ పోలీసులపై అవినీతి ఆరోపణలు..?



**సిద్దిపేట, జూన్ 22 (నిఘా న్యూస్):** క్రమశిక్షణకు మారుపేరు లాంటిది పోలీస్ విభాగం అలాంటిది ఈశాఖలో కొందరు కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్లో, ఉన్నంత స్థాయి అధికారులనుండి కింది స్థాయి సిబ్బంది వరకు, వారి వ్యవహార శైలి మొత్తం పోలీస్ శాఖకే మచ్చ తెచ్చేలా ఉంది అంటున్నారు ప్రజలు. బాధితుల ఫిర్యాదులపై విచారణ ఏమో కానీ నిందితులకు కొమ్ముకాసే విధంగా పోలీస్ స్టేషన్ అధికారులు, వారికి క్షేత్రస్థాయిలో పనిచేస్తూన్నారు అనడానికి నిదర్శనం కూడా ఉందనవచ్చు. గత సంవత్సరంలో ప్రభుత్వ భూమిలో చర్చి నిర్మిస్తున్నారని కొంతమంది గ్రామస్థులు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వ్యక్తులపై అక్రమ కేసులు పెట్టి పై స్థాయి అధికారులను తలదించుకునేలా చేసిన తీరే నిదర్శనం. అదే తీరున మట్టి మాఫియాపై వచ్చిన పిర్యాదును, తప్పుదారి పట్టించిన పోలీస్ అధికారులు. బాధితుడి ఫిర్యాదు అందిన మొదట్లో క్షేత్రస్థాయిలో భారతీయ న్యాయ సంహిత 180 ప్రకారం విచారణ చేపట్టిన వారు కాసులకు కక్కుర్తిపడి, బాధిత ఫిర్యాదు దారునికి అన్యాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తగిలిన గాయాలను ప్రభుత్వ డాక్టర్లు పర్శిలించి గాయాలపై వాస్తవ నిర్ధారణ నివేదికనిస్తే ఆ నివేదికను పక్కదారి పట్టించి నింధితులను శిక్ష నుండి తప్పించిన గొప్ప పోలీస్ అధికారులు కూడా అనవచ్చని అంటున్నారు కొందరు బాధితులు. ఆ పోలీస్ అధికారులకు నిందితుల పట్ల మక్కువేమిటోనని పలు ప్రజా సంఘాలు మండిపడిన పట్టించుకోని పోలీస్ బాస్‌ల తీరు రోజు రోజుకు మీతి మీరిపోతుందని అంటున్న ప్రజలు. ఇప్పుడు జిల్లాలో కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ అంటేనే అవినీతి ఆరోపణలకు నీలయంగా మారిందంటున్నారు పలు గ్రామాల ప్రజలు. ఫ్రెండ్లి పోలీసింగ్ అంటే ప్రజల పట్ల ఆదర్శంగా నిలువ వలసిన వారు కావాలి,కాని అందుకు భిన్నంగా ఉండకూడదని అంటున్నారు ప్రజలు. పిర్యాదు దారులు తమకు న్యాయం జరుగుతుందని పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్యను వివరిస్తున్నప్పుడు ఆ సమయంలో పోలీసులు తమ కళ్ళు చెవుల బాధ్యతగా వ్యవహరించ వలసిందిపోయి నేర ఆరోపణలు ఉన్న నిందితులతో చేతులు కలిపి పిర్యాదుకు ప్రతి పిర్యాదులను ఇప్పించి నేరాలను ప్రోత్సహించే విదంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. అక్రమ లావాదేవిల విషయం బహిర్గతం కాకుండా పలు పోలిస్టేషన్లో నేరం ఆరోపించబడిన వ్యక్తులతో, సన్నిహితం పెంచుకొని ఫోన్ కాల్స్, వాట్సాప్ కాల్స్ ద్వారా సంభాషణలను కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలిసిన ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకొంటున్నారు. ఒక వ్యక్తి తనకు జరిగిన అన్యాయం పట్ల మొదటి సమాచారన్ని ఇచ్చేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్కి వచ్చి పిర్యాదును ఇచ్చి ఎఫ్ ఐ ఆర్ కాపి ఇవ్వమంటే మీ ఫిర్యాదు పట్టదగినదో కాదో అనుమతి కోసం మొదటి బేంచి న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళాక వారి అనుమతినిస్తె మీకు ఎఫ్ ఐ ఆర్ కాపీ ఇవ్వబడుతుందని పంపించి కాలయాపన చేసి బాధిత ఫిర్యాదు దారులకు అన్యాయం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఇదే పోలీస్ స్టేషన్ లోపల తన సిబ్బంది ముందే, నేరం ఆరోపించబడిన వ్యక్తి, ఫిర్యాదు దారున్ని బెదిరింపులకు గురి చేస్తున్నారంటే స్టేషన్ ఉన్నతాధికారులకు, పలు స్టేషన్లల్లో నేరం ఆరోపించబడిన వ్యక్తికి ఎంత చనువుందో ఆరోజు సిసి కెమెరాలను చూస్తే తెలిసిపోతుందని అంటున్నారు పిర్యాదు దారులు.

## జాతీయస్థాయిలో ఆదర్శ విద్యార్థులకు ర్యాంకులు



**గోకవరం, జూన్ 22 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా 2025 జూన్ 10న జరిగిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ పరీక్ష ఫలితాలను శనివారం విడుదల చేయడం జరిగిందని ఈ ఫలితాలలో ఆదర్శ విద్యార్థులు జాతీయస్థాయిలో బి ఫార్మసీ చదివిన ముగ్గురు విద్యార్థులకు ర్యాంకులు రావడం జరిగిందని, ఇందులో ర్యాంకులు సాధించిన విద్యార్థులు రాజేశ్వరి (2225), సంతోష్ కుమార్ (3704), మరియు ధనలక్ష్మి (4334) వీరు భారతదేశంలో అత్యుత్తమ ఫార్మసీ విద్యను అందిస్తున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నందు వివిధ విభాగాలలో చేరవచ్చు అని ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు తెలియజేశారు. ఈ సమావేశంలో చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాజేశ్వరి, ధనలక్ష్మి గత సంవత్సరం అనగా తృతీయ సంవత్సరంలో వీరికి జాతీయ స్థాయిలో ర్యాంకుల రావడం జరిగిందని తెలియజేశారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఎంతో అనుభవం ఉన్న అధ్యాపక బృందం కలిగి ఉన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు ఆధ్వర్యంలో అధ్యాపక బృందం సమిష్టి కృషి ఫలితంగా విద్యార్థులకు కావలసిన లైబ్రరీ పుస్తకాలు కలిగి ఉన్నాయని వీటిని చక్కగా ఉపయోగించుకుని జాతీయస్థాయిలో ర్యాంకులు రావడం జరిగిందని శుభాకాంక్షలు తెలియచేశారు. వైస్ ప్రిన్సిపల్ సుజిని మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వారికి కలిగిన అనుమాలను అధ్యాపకు బృందం ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ వారికి ప్రత్యేక తరగతులను యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్స్ హారిక, సంతోష్, ప్రవల్లిక, సంతోష్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం కామేష్, ప్రేమ్ కుమార్, డాక్టర్ పైడిరాజు, సంకీర్తన, డాక్టర్ గణేష్, డాక్టర్ పవన్, విజయ్ కుమార్, భార్గవి, దీప్తి, ప్రీతి, శిరీష, అమరేంద్రబాబు, దివ్య, దుర్గ భవాని, రత్న జ్యోతి, కొంగ రాజు తదితరులు అభినందించారు.

## మాలల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ మాల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చిల్కానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మాల సంక్షేమ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేస్తానని, భవనానికి మంచినీళ్ళ సదుపాయం, సంఘం భవనానికి అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ని తొలగించే ఏర్పాటు, సంఘం భవనంలో నూతన టాయిలెట్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన మాల సంఘం అధ్యక్షులు మాస శేఖర్, ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, నూతన కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నేతలు



**బోడుప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి ఎకౌంట్లో జమ చేయడంతోరైతులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఆలేరు మండలం కొల్లూరు గ్రామవాసి, బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీ కాంగ్రెస్ నాయకులు నల్ల మాస మధుసూదన్ గౌడ్ మంత్రిని శాలువాతో సన్మానించారు. తరువాత మధుసూదన్ గౌడ్ ను శాలువాతో సన్మానించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వీరితోపాటు ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ కాలనీ బోడుప్పల్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్ జనరల్ సెక్రెటరీ నంగునూరు నాగరాజ్ నూతన గౌడ సంఘం అధ్యక్షుడు మొరిగాడి ఉపేందర్ గౌడ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కార్యవర్గం ఎన్నిక



**బాలాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ లోని న్యూ గాయత్రి నగర్ ఫేస్ 2లోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీని న్యూ గాయత్రీ నగర్ ఫేస్ 2వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంటేరు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి అనంతరెడ్డి సమక్షంలో ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా బి.భాస్కర్, ఉపాధ్యక్షులుగా విక్రమ్, ప్రధాన కార్యదర్శి భరత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రామ కృష్ణ, ట్రెజరర్లు రంగనాయకులు, రజిని లను ఎన్నుకోగా, సభ్యులుగా సునంద, నాగశ్రీ, హరి ప్రకాష్, యం భాస్కర్, శ్రవణ్, యశ్వత్ తేజ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ట్రెజరర్ పండారయ్య లను కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సన్మానించారు. కాలనీ వాసుల సహాయ సహకారాలతో అందరి సలహాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

# సెల్ టవర్‌ను తొలగించండి

### నిరసనగా ధర్నా చేసిన కాలనీ వాసులు




**మహేశ్వరం, జూన్ 21(నిఘా న్యూస్):** పర్మిషన్ తీసుకున్నది వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసింది రంగారెడ్డి జిల్లాలో నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన సెల్ టవర్ వెంటనే సెల్ టవర్ తీసివేయాలని పహాడీషరీఫ్ లో నివసిస్తున్న ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మామిడిపల్లి రోడ్డు మహాడీషరీఫ్ చార్మినార్ మజీద్ సమీపంలో ఓ ఇంటిపై సెల్‌టవర్ నిర్మించుకునేందుకు సంబంధిత టెలికాం యాజమాన్యంతో ఒప్పందం కుదిరిందన్నారు. కొద్దిరోజుల కిందట పనులు చేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నామన్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి పర్మిషన్ తీసుకుని రంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్‌లో ఎలాంటి పర్మిషన్ లేకుండా రాత్రి సమయంలో దొంగ చాటుగా సెల్ టవర్‌ను ఏర్పాటు చేశారన్నారు. సెల్ టవర్ రేడియేషన్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, మున్సిపల్ అధికారులకు, కలెక్టర్‌కు, పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈలోగా నిర్మాణం ఏర్పాటు పూర్తి చేశారు అన్నారు. ప్రైవేటు కంపెనీలు తమను సంప్రదించకుండా సెల్ టవర్ ను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. కాలనీ మధ్యలో ఉండడం, సమీపంలోనే చార్మినార్ మజీద్ , మదర్సా, చర్చి ఉండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పినా కూడా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. పహాడీషరీఫ్ లోనే జనవాసాలు లేని చోట సెల్ టవర్ నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. సెల్ టవర్ ఏర్పాటుతో కాలనీ వాసులు అనారోగ్యాలకు గురవుతారన్నారు. చర్మ వ్యాధులు, మైగ్రేన్లు, నిద్రలేమి, ఇతర ఆరోగ్య సమస్యలు, ప్రమాదకరమైన రోగాలు సెల్ టవర్ల వల్ల వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా కాలనీ మధ్యలో ఏర్పాటు చేసిన సెల్ టవర్ ను తీసివేయాలని తెలిపారు.



ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నేత సల్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బీరప్ప గడ్డలో నిర్వహించిన మహా చండీయాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డితో పాటు బిక్కుమల్ల అంజయ్య గుప్తా, బజారు జగన్నాథ్ గౌడ్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, వాకిటి బుచ్చి రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, ఆగం రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, వాకిటి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):



సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ , ఆగం రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, లూకాస్, కప్పర సాయి కిరణ్ గౌడ్ ,అమరేశ్వరి ,కిరణ్ గౌడ్, ఎస్ వి. కిట్టు, బాలయ్య బాబు,మహేందర్ ముదిరాజ్,రాజునాయక్, ధర్మేందర్ నాయక్, సుజీత్ రెడ్డి, శ్రీరాములు, అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

– ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):

## కురుమ సంఘం భవన నిర్మాణానికి సహకారం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బీరప్ప దేవాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కురుమ సంఘం భవనానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం నిర్మాణం వద్ద జరిగిన పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు. నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్, వెలుగు గుట్ట చైర్మన్ జర్నీ రఘు, న్యాయవాది మల్లేష్ కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చైతన్యశ్రీకి కాపు సంఘం నగదు పురస్కారం



**సికింద్రాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సికింద్రాబాద్ కాపు సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు పురస్కారాలను అందజేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులు,విద్యార్థులు వారి జీవితాలను చక్కదిద్దుకోవాలని భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఎదగాలని కోరుకుంటూ ఈ సందర్భంగా సీతాఫల్మండికి చెందిన విద్యార్థిని గాజుల చైతన్యశ్రీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 454మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కాపు సంఘం తరపున నగదు పురస్కారం అందజేసి సన్మానించారు. విద్యార్థులను ప్రోత్సాహం అందజేసినందుకు కాపు సంఘానికి చైతన్యశ్రీ, తల్లిదండ్రులు చంద్రశేఖర్, సంగీత, ఉదయ్ తేజ కృతజ్ఞతలు తెలిపారు.

## సరూర్ నగర్‌లో బొడ్రాయి ఉత్సవాలు




**బాలాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ లో జరిగిన బొడ్రాయి ఉత్సవాలలో టీపీసీసీ కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహేందర్ యాదవ్ ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి శంకర్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి బాబురావు, జల్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్ బామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటిలో డ్రైనేజీ నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి

**మల్లాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని బాబా నగర్‌లో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులతో కలిసి పర్యటించారు. బాబా నగర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లి మంచినీటి నల్లాల్లో కలుషిత నీరు సరఫరా జరుగుతున్నదని స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆదివారం బాబా నగర్‌లో పర్యటించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి నల్లాల్లో డ్రైనేజ్ మురుగునీరు కలువకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జలమండలి ఏ ఈ డ్రైనేజీ నీరు మంచినీటిలో కలవకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు పసీయుద్దిన్, మల్లాపూర్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మనోహర్, బస్తీ వాసులు మనోజ్ కుమార్, రాజేష్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం





**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** శాఖపరమైన విద్యుత్ మరమ్మతుల కారణంగా ఈనెల 23వ తేదీ సోమవారం ఉప్పల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ నిఖిల్ తెలిపారు. బ్యాంక్ కాలనీ ఫీడర్ లో ఉదయం 10.00నుండి మధ్యాహ్నం 1వరకు జహీద్ నగర్, పిస్తా హౌసా బ్యాక్ లేన్,బ్యాంక్ కాలనీ, ప్రశాంత్ నగర్, బీరప్ప గడ్డ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు. ఆదర్శ్ నగర్ ఫీడర్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుండి సాయంత్రం 5 గంటల వరకు సాయి రామ్ నగర్, ఆదర్శ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, ఆనంద్ నగర్, మాక్ డోవెల్ కాలనీ, న్యూ హేమా నగర్, పద్మావతి కాలనీ, వెస్ట్ బాలాజీ హిల్స్ విద్యుత్ ఉండదన్నారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## వికసిత్ భారత్ సభకు తరలిన బీజేపీ నాయకులు



**మల్కాజిగిరి, జూన్ 22 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప సభ'కు మౌలాలి నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ద్వారకామాయి కాలనీ, రాక్ హిల్ కాలనీ, సుధానగర్ తదితర కాలనీల ప్రజలు సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు వాసుదేవరావు, శివగౌడ్, చంద్రశేఖర్ యాదవ్, లింగారావు, మధుసూదన్, ఫణీంద్ర, మోహన్ రావు, రామక్రిష్ణ,వెంకట రమణ, నటరాజ, దాసు, శివ, శేఖర్, రాధాభాయ్, శిరీష, రేఖ, దేవిక, సుజాత వివిధ కాలనీ ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు.

## సాధుల్లా నగర్‌లో ఏఎంహెచ్‌ఓ పర్యటన



**మల్కాజిగిరి, జూన్ 22 (నిఘాన్యూస్)** మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లా నగర్ కాలనీలో మల్కాజిగిరి ఏఎంహెచ్ ఓ మంజుల పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత కొంత కాలంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడం లేదని, తద్వారా దుర్వాసన, దోమల బెడద పెరిగిందని, పరిసరాల మరింత అపరిశుభ్రంగా మారాయని తెలిపారు. వారానికి రెండు సార్లు క్లీనింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, ఇర్షాద్ భాయ్, రాజా భాయ్, గౌస్ భాయ్ నవాజ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక హిల్స్ ఫేస్ 2 అధ్యక్షునిగా రాజవర్ధన్ రెడ్డి



**బాలాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వినాయక హిల్స్ ఫేస్ 2 కాలనీ నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. కాలనీ నూతన అధ్యక్షులుగా యాసాని రాజవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాట్రవత్ శంకర్ నాయక్, ట్రెజరర్లుగా కంభంపాటి శంకర్రావు, సిరికొండ బుచ్చిబాబు ఎన్నికయ్యారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## ఇందిరమ్మ ఇండ్లపై కలెక్టర్ సమీక్ష

**కరీంనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ, విద్య, ఇందిరమ్మ గృహాల మీద ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆదివారం జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాలన వ్యవహారాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన శాసనసభ్యులు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీలక్ష్మి శాంకరి శిష్య బృందం చే "కూచిపూడి నృత్య హేళ" నిర్వహించారు. అంబ పరాకు, వినాయక కౌతం, జతిస్వరం, బొమ్మ బొమ్మ, హనుమతే నమో నమో, శివాష్టకం, చక్కని తల్లికి, ఆనంద తాండవ మాడే,మండూక శబ్దం, తరంగం, హిందోళ తిల్లాన, మంగళం అంశాలను కళాకారులు ఆరిన, అనఘా, మనస్విని, ప్రశంస, సహస్ర, లిఖిత, శరణ్య, అనైటా, సువిజ్ఞ, నందన వర్షిణి, అనన్య ప్రవస్తి మొదలైన వారు ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు పద్మకల్యాణ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


**ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు శీలం స్వామి**



**వలిగొండ, జూన్ 22 (నిఘా న్యూస్):** వలిగొండ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశం ప్రకారం కార్యాచరణలో భాగంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల పింఛన్, అలాగే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు సీలోజు శ్రీరాములు, కొండూరు శ్రీరాములు, కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్ల వెంకటేశం గౌడ్, కొండూరు సత్తయ్య, పుసుకూరి లింగస్వామి,ఎడవల్లి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర అభివృద్ధికి.. 42 కోట్లు ఇచ్చి వాపసు తీసుకున్న గత ప్రభుత్వం

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
- ముధోల్‌లో అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటు చేయాలని గవర్నర్‌ను కోరిన ఎమ్మెల్యే



**ముధోల్, జూన్ 22 (నిఘా న్యూస్):** ముధోల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆదివారం ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ కలిసి పలు సమస్యలను విన్నవించారు. కాసేపు గవర్నర్‌తో భేటీ అయి బాసర ఆలయ విషయమై చర్చించారు. గత ప్రభుత్వం ఆలయ పునర్నిర్మాణానికి 42కోట్ల నిధులు ఇచ్చి వెనక్కి తీసుకుందని, ప్రస్తుత ప్రభుత్వం నిధులిచ్చి పునర్నిర్మాణ పనులు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన గవర్నర్‌ను కోరారు. దేశంలో ఏకైక సరస్వతి అమ్మవారి క్షేత్రం గత పాలకుల వైఖరి మూలంగా అభివృద్ధికి నోచుకోలేదని, పుష్కరాల వరకు ఆలయ పునర్నిర్మాణం చేపడితే భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అదే విధంగా బాసర నుండి మహోర్ కు జాతీయ రహదారిని అనుసంధానం చేయాలని ఆధ్యాత్మిక మార్గం నిర్మిస్తే ఈ మార్గం గుండా వెళ్లే భక్తులు అమ్మవారిని దర్శించుకొని, రేణుకా మాతను దర్శించుకుంటారన్నారు.ఆధ్యాత్మిక మార్గం ఏర్పడితే వెనుకబడిన ముధోల్ నియోజకవర్గం ప్రాంతానికి కొంత మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు సాయన్న, సీనియర్ నాయకులు గంగారెడ్డి ఉన్నారు.

## అరూరు పాల సంఘం చైర్మన్‌గా నిమ్మల స్వామి

**వలిగొండ, జూన్ 22(నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు గ్రామంలో పాల సంఘం ఎన్నికలు జరిగినవి చైర్మన్‌గా నిమ్మల స్వామిని, ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి, నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్,అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, ఆవు ల అంజయ్య, కోయగుర మధు, సింగన బోయిన కృష్ణ,పాల సొసైటీ మాజీ చైర్మన్లు రెబ్బస్ సత్యనారాయణ, జకిడి నర్సిరెడ్డి, డైరెక్టర్లు,బుర్ర శ్రీశైలం, పెద్దిటి మురళీధర్ రెడ్డి, రెబ్బస్, సత్తయ్య,, వల్లపు హరికృష్ణ, చాడ అండాలు, ధోతి చంద్రమ్మ, గొడ్డడి కిష్టయ్య, మేడిగ చంద్రయ్య,ఎలక్షన్ ఆఫీసర్ గా పైళ్ల బూసి రెడ్డి, పురుమ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

- రాష్ట్రంలోనే కాదు,దేశ వ్యాప్తంగా యాదవుల జనాభా అత్యధికం
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్



**సిద్దిపేట, జూన్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోనేకాదు దేశ జనాభాలోనే అత్యధిక జనాభాతొ కలిగి ఉండి ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి ఉన్న యాదవులకు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించకుండా విస్మరించడం అత్యంత దుర్మార్గమని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మగౌరవ సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ముందుగా యాదవుల ఆత్మగౌరవ సభ గోడ పత్రికను ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గంతో పాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలకతీతంతో, కుల సంఘాలకు అతీతంగా హాజరై ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న అమలు చేయాలని కోరిన్నారు. గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పదవుల విస్తరణలో యాదవులకు అవకాశం కలిపించకపోతే స్థానిక సంస్థల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. త్వరలో చేపట్టబోయే యాదవుల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో అత్యధికంగా 28 లక్షలు ఉన్న యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సిగ్గుచేటని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ యాదవ్ అన్నారు. గొల్ల కాపరులకు డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా రెండు లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కనీసం నట్టల మందులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్, సిద్దిపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ యాదవ యువత జిల్లా అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కాటుక నర్సింలు యాదవ్, మామిండ్ల రాము యాదవ్, బొల్లు శ్రీనివాస్ యాదవ్, యాదవ జర్నలిస్ట్ నాయకులు బోయిని మధు యాదవ్ వివిధ పార్టీలు, సంఘాలకు సంబంధించిన నాయకులు హాజరయ్యారు.

# చదువుతోనే అసమానతలు దూరం


**విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు**
**వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డా.కాచం సత్య నారాయణ గుప్త**



**బాలాపూర్, జూన్ 22 (నిఘా న్యూస్):** విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు గౌరవం లభిస్తుందని, నేటికీ అక్కడక్కడ సమాజంలో అసమానతలు ఉన్నాయని, చదువుతోనే అసమానతలును దూరం చేయొచ్చు అని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. ఆదివారం కర్మన్ ఘాట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ విద్య ఒక వ్యక్తిని మరింత బాధ్యతా యుతంగా, నమ్మకంగా, స్వతంత్రంగా ఉండేలా నిలబెడు తుందన్నారు. నైపుణ్యం, జ్ఞానం పెంపొందించు కోవడానికి సహాయపడుతుందని, తద్వారా జీవితంలో త్వరగా స్థిరపడవచ్చు అన్నారు. విద్య ఒకరి సామాజిక ప్రవర్తనను మెరుగుపరుస్తుందని, సమాజంలో మెరుగైన పౌరులుగా ఉంటే ఎందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రం, మెడల్ తో పాటు ఘనంగా సన్మానించారు. హాజరైన విద్యార్థులకు లక్కీ డ్రా తీసి విజేతకు లాప్టాప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేష్, బూక్క ఈశ్వరయ్య, కోడుమూరి దయాకర్, రామ్ నరేష్, రాజు గుప్త, బచ్చు శ్రీనివాస్, కొత్త రవి గుప్తా, కాచం ఏక్ సాయి, రమణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ**



**రంగారెడ్డి, జిల్లా జూన్ 22 (నిఘాన్యూస్):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోతుకుల గూడెం గ్రామానికి చెందిన దళిత వ్యక్తి వానరాశి నర్సింలును కులం పేరుతో దూషించి అవమానపరిచిన వ్యక్తులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు దాటినా ఇంకా గ్రామాల్లో దళితులపై దాడులు జరుగుతుండడం, కులం పేరుతో దూషించడం బాధాకరమని అన్నారు. రెవెన్యూ సదస్సులో అధికారుల, గ్రామస్థుల సాక్షిగా నర్సింలును బహిరంగంగా కులం పేరుతో దూషిస్తూ అవమానపరిస్తే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు 20రోజులు గడుస్తున్నా అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా ఉండడం పట్ల పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు పనిచేస్తుంది అన్యాయం జరిగిన వారి పక్షాన అని గుర్తు చేశారు. రాజకీయ నాయకుల కనుసైగల్లో పనిచేస్తూ బాధితులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కులం పేరుతో దూషించి దాడికి యత్నించిన నిందితులు అరెస్టు కాకుండా యథేచ్ఛగా బయట తిరుగుతున్నారంటే వారికి పోలీసులు ఎంతగా సహకరిస్తున్నారో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన పోలీసులు వెంటనే స్పందించి నర్సింలుకు న్యాయం చేయాలని కోరుతూ నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో గ్రామాన్ని సందర్శించి బాధిత నర్సింలు కుటుంబానికి అండగా నిలబడతామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ లకు ఎక్కడ అన్యాయం జరిగినా తాను ప్రశ్నిస్తూనే ఉంటానని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ ఈ సందర్భంగా తేల్చి చెప్పారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

**టియుఎఫ్ఐడీసీ చైర్మెన్ చల్లా**



**బాలాపూర్ జూన్ 22 (నిఘా న్యూస్)** మహేశ్వ రం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై గతంలో వినతి పత్రాన్ని టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన ఆదివారం కార్పొరేషన్ లోని పలు కాలనీల అధ్యక్షులతో కలిసి పద్మావతి కాలనీ, ఆదిత్య నగర్, వినాయక నగర్, బృందావన్ వెల్ఫేర్, శ్రీహిల్స్ కాలనీ, తిరుమల నగర్ ఫ్రైమ్ ఫార్చ్యూన్ వెల్ఫేర్ కాలనీలలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పర్యటించారు. సిసి రోడ్లు, విద్యుత్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను గుర్తించినట్లుగా తెలిపారు. త్వరలో గుర్తించిన ఆయా సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, ఆదిత్య నగర్ కాలనీ అధ్యక్షులు ప్రవీణ్ చారి, బృందావన్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, పద్మావతి కాలనీ ప్రెసిడెంట్ గణేష్, శ్రీ హిల్స్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, తిరుమల నగర్ కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, ఫ్రైమ్ ఫార్చ్యూన్ అధ్యక్షులు జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ**
**ఇల్లందులో ఉత్సాహంగా ఒలంపిక్ డే రన్**



**ఇల్లందు, జూన్ 22 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా 18 తారీకు పాల్వంచలో మొదలైన ఒలంపిక్ రన్ దమ్మపేట, భద్రాచలం , మణుగూరు మీదుగా ఆదివారం ఇల్లందులో ఒలంపిక్ క్రీడా జ్యోతిని జాతియ క్రిడాకారుడు సుమిత్ కోరి,ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఒలింపిక్ జ్యోతి అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీఎస్పీ చంద్రభాను, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లందులో క్రీడా అవసరాలకు అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలు స్థలం సేకరించాలని త్వరలో ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి.ఇండోర్ స్టేడియం అందుబాటులో కి తెస్తామని తెలిపారు. ఇల్లందు పరిసర ప్రాంతంలో ఆదివాసి గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని వారికి మంచి శిక్షణ ఇవ్వటం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తారని అన్నారు. జిల్లా క్రీడాకారులకు క్రీడా సదుపాయాలు కలగజేస్తే యువ క్రీడాకారులు క్రీడల వైపు దృష్టి పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాసపల్లి రాజేంద్రాప్రసాద్ అద్వర్యం లో సింగరేణి హై స్కూలు నుంచి ఒలంపిక్ డే రన్ జగదాంబ సెంటర్ వరకు స్థానిక క్రీడాకారులు ఉత్సంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే .మహిధర్, వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ పి. నాగేంద్రబాబు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉదయ్ కుమార్ , ఇల్లందు కన్వీనర్ సుమిత్ కోరి, పీడీలు శ్వేత, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక తులసీరాం నగర్ బస్తీ లోని శాంకరీ దేవి నల్ల పోచమ్మ దేవాలయం 8వ వార్షికోత్సవ వేడుకల్లో మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, ఎల్.సత్యనారాయణ, పాక నర్సింగ్‌లు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురేష్ గౌడ్ అమ్మవారి ఆలయానికి తన వంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచకట్ల దేవేందర్ గంగపుత్ర సురేష్ గౌడ్, నర్సింగ్, సత్యనారాయణలను శాలువాలతో సత్కరించారు.
– అంబర్‌పేట, జూన్ 22(నిఘా న్యూస్):

## జూలై 6న గౌడ సంఘం ఎన్నికలు



**అంబర్‌పేట, జూన్ 22(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో ప్రసిద్ధిగాంచిన అంబర్ పేట గౌడ సంఘం ఎన్నికలను జూలై ఆరవ తేదీ ఆదివారం రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల కమిటీ సభ్యులు కందూరి దశరథ గౌడ్, జనగాం ఓంకార్ గౌడ్, బింది సురేందర్ గౌడ్, కందూరి అంజన్ దాస్ గౌడ్, గోపిగారి రాజేందర్ గౌడ్‌ల పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రహస్య బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ఎన్నికల్లో దాదాపు 770 మంది వరకు సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అదే రోజు సాయంత్రం ఫలితాలు వెలువడనున్నాయి.ఈ ఎన్నికల్లో పంజాల గిరిధర్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్ రెండు ప్యానల్‌లు 6పదవుల కోసం పోటీపడుతున్నాయి. మొదటి ప్యానల్ నుండి అధ్యక్షుడిగా పంజాల గిరిధర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా నందిపల్లి శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బింది మల్లికార్జున్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా పంజాల వెంకటేష్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మారేడుపల్లి రోహిత్ రాజ్ గౌడ్, కోశాధికారిగా చెరుకు రమణ గౌడ్, రెండవ ప్యానల్ నుండి అధ్యక్షుడిగా బత్తిని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రుద్రగోని శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తోలుపునూరి కృష్ణ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా రంగా ప్రదీప్ గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శిగా మహేష్ గౌడ్, కోశాధికారిగా మలక్ పేట్ సతీష్ గౌడ్ లు పోటీ చేస్తున్నారు.

## మహేశ్వరం బిఆర్ఎస్‌లో చేరికలు

**సబితా రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన రాఘవేందర్ రెడ్డి**



**మహేశ్వరం, జూన్ 22(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం మనసాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మర్యాద రాఘవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి సమక్షంలో ఆయన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి మాటలకీ, హామీలకీ పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రజలు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనను తలుచుకుంటూ కొనియాడు తున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండే నాయకత్వం అవసరం. అలాంటి సామర్థ్యం, ప్రజానిక వాస్తవికత గల నాయకురాలు సబితా రెడ్డి మాత్రమే అన్నారు. ఆమె పట్ల గల నమ్మకంతో, ప్రజల పక్షాన పోరాడాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాను అని స్పష్టం చేశారు. ఈ చేరికతో మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలపడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక పెద్ద ఎదురు దెబ్బగా చెప్పుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజు నాయక్, ఎంఏ.సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన

- రూ.7కోట్ల 28 లక్షల అంచనా వ్యయంతో కొత్త అకడమిక్ భవనం
- బండి సంజయ్ సహకారాన్ని మరువలేమన్న వైస్ ఛాన్సలర్




**కరీంనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం మధ్యాహ్నం శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించనున్న కొత్త అకడమిక్ భవనం, ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ. 7కోట్ల 28 లక్షల అంచనా వ్యయంతో కొత్త అకడమిక్ భవనం, రూ. 2. 85కోట్ల అంచనా వ్యయంతో ప్రహరీగోడను నిర్మించనున్నారు. అకడమిక్ భవన్ నిర్మాణానికయ్యే నిధులను రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం పీఎం ఉష్‌శ్రీ పథకం నుండి నిధులను మంజూరు చేసింది. శాతవాహన వర్శిటీ అంతర్గత నిధులతో ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ అధికారులతో కలిసి ఆ ప్రాంగణమంతా కలియ తిరిగారు. విద్యార్థులతో ముచ్చటించారు. యూనివర్శిటీ అభివృద్ధి, నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చూపుతున్న చొరవ మరువలేనిదని వర్శిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల పక్షాన సంజయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె. రవికుమార్ తోపాటు విశ్వవిద్యాలయ క్యాంపస్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించిన సిబ్బంది

**ముషీరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్‌లో గత కొన్ని రోజులుగా వర్షా కాలం దృష్ట్యా విద్యుత్ తీగలు, ఫీడర్ల పై అనుకొని వున్న చెట్ల కొమ్మలను ఎలక్ట్రికల్ సిబ్బంది తొలగించారు. అనంతరం తొలగించినచోటే వదిలేయడంతో రోడ్ల పై చెట్ల కొమ్మల కుప్పలు కుప్పలుగా పేరుకు పోవడంతో స్థానిక ప్రజలు డివిజన్ కార్పొరేటర్ పావని కి ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ పావని సంబంధిత అధికారులతో చర్చించి కొమ్మలను తొలగిస్తామని స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతామని భరోసా కల్పించారు. శని ఆది వారాల్లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చిక్కడపల్లి, గాంధీనగర్, అశోక్ నగర్,ముషీరాబాద్ ఏరియాల్లో ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తామని మున్సిపల్ శాఖనుండి డివిజన్ కార్పొరేటర్ పావని సమాచారం అందుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పావని, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినాయకుమార్, ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తీపి తిన్న తరువాత దంతాల శుభ్రత తప్పనిసరి


### పిప్పి పళ్ళతో జాగ్రత్తలు
### దంత వైద్య నిపుణులు డాక్టర్ ఉష్శశ్రీ



**నాంపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** పిప్పిపళ్ళకు గురికాకుండా ప్రతి ఒక్కరు దంత సంరక్షణ పాటించాలని దంత వైద్య నిపుణులు డాక్టర్ ఉష్శశ్రీ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తనతో పాటు, వివిధ వైద్య విభాగాల వైద్య నిపుణులు. ఆరోగ్య కేంద్రానికి అనారోగ్య లక్షణాలతో సందర్శించిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం, రాత్రి భోజనానంతరం దంత శుభ్రత పద్ధతి పాటించాలని సూచించారు. అదేవిధంగా తీపి కలిగిన ఆహార పదార్థాలు తిన్నప్పుడు నోటి శుభ్రత తప్పనిసరి అని వెల్లడించారు. చిన్నారుల దంత సంరక్షణ విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. దంతాలకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దంత వైద్య నిపుణులను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం మెరుగైన చికిత్స పొందాలని కోరారు. తీపి కలిగిన ఆహార పదార్థాలు తిన్నప్పుడు దంత పరిశుభ్రతను విస్మరిస్తే పిప్పి పళ్ళు ఏర్పడతాయని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు దంత సంరక్షణ పాటించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## యాస నర్మదకు ఘన నివాళి

### అంతిమ యాత్రలో పాల్గొన్న
### ఐలు ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి



**వలిగొండ, జూన్ 22(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన యాస నర్మదా పార్థివ దేహానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతు నర్మదా మానవతావాది అని సాటి మనుషుల ఎడల ప్రేమ దయ గుణంతో పేదవారిని అనేక సహాయం చేయడం జరిగిందని నర్మద లేని లోటు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఏ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, నర్మద కుమారులు మదన్ మోహన్ రెడ్డి,అశోక్ రెడ్డి, యాస కృష్ణారెడ్డి,ఆదర్శ రైతు యాస నర్సిరెడ్డి, యాస నిశేఖర్ రెడ్డి యాస అంజిరెడ్డి, నరేంద్ర చారి, ముద్దసాని నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల శ్రీనివాస్

**జగ్గంపేట, జూన్ 22 (నిఘా న్యూస్):** జగ్గంపేట వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిలుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మానేపల్లి బంగార్రాజు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు పాల్గొన్నారు గో శాలలో గరుకు స్తంభం ప్రతిష్ట నిర్వహించడం జరిగింది.సిమెంట్ బెంచులు ప్రారంభోత్సవం. ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న ఇద్దరు సైనికులను సన్మానించడం జరిగింది. చెప్పులు కుట్టేవారికి కోసం నిత్యావసరాలు సరుకులు పంపిణీ చేశారు. మానసిక వికలాంగులకు నీపిడ్ కిట్ నిమిత్తం 1500 రూపాయలు ఇవ్వడం జరిగింది.స్కూల్ విద్యార్థుల కు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ సమయమంతుల కృష్ణ మోహన్, రీజినల్ చైర్పర్సన్ కె.వి.ఆర్ మూర్తి, రీజనల్ సెక్రటరీ సింగంశెట్టి నరేష్, జోన్ చైర్మన్ పొట్టి రాజేష్, వాసవి ప్రెసిడెంట్ మానేపల్లి రామానుజ, సెక్రటరీ మాతంశెట్టి నారాయణ, కోశాధికారి నిట్టల శ్రీనివాస్ కుమార్, వనిత సెక్రటరీ మాతంశెట్టిలావణ్య, కోశాధికారి నాగలక్ష్మి, వాసవి బీటెక్ అధ్యక్షులు బోండా అయ్యప్ప, సెక్రటరీ కామేష్, కోశాధికారి మాతంశెట్టి కిషోర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ బోనాల జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

### సనత్ నగర్ ఎమ్మెల్యే
### తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి ఆలయ పరిసరాలలో పర్యటించారు. పాదయాత్రగా పర్యటిస్తూ ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్థానికుల ద్వారా పలు సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆలయం వద్ద పండితులు స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తద్వారా తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు రాష్ట్ర పండుగగా ప్రకటించిందని చెప్పారు. ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలు అంటేనే గోల్కొండ, సికింద్రాబాద్, ఓల్డ్ సిటీ ప్రాంతాలలో ఎంతో సందడి నెలకొంటుందని అన్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించే మహంకాళి అమ్మవారి జాతరకు లక్షలాది మంది భక్తులు వస్తారని అన్నారు. తెల్లవారు జామున 3 గంటల నుండే అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని అన్నారు. ఒక్క హైదరాబాద్ నగరం నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు వస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లు చేయాలని చెప్పారు.దర్శనం కోసం క్యూ లైన్ లలో వచ్చే భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన భారికేడ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని,వాటర్ ప్యాకెట్ ల పంపిణీకి అదనపు సిబ్బందిని నియమించాలని అన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సిబ్బంది తో పాటు, షీ టీమ్ లు, మఫ్టీ పోలీసులను నియమించాలని, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలలో రోడ్ల మరమ్మతులు, టాయిలెట్స్ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జోగినీలు, శివ సత్తులకు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశం తో కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలతో పాటు ప్రయివేట్ దేవాలయాలకు కూడా ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మహంకాళి ఆలయానికి ప్రతి సంవత్సరం బోనాల నిర్వహణ కోసం 10 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేసినట్లు వివరించారు. భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న దక్కన్ మానవ సేవాసమితి, ఆర్య సమాజ్ తదితర స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు, వ్యాపారుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ సీ డాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి ఈ ఈ రవీంద్ర మోహన్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, ఎలెక్ట్రికల్ ఏ డి దుర్గాప్రసాద్, మహంకాళి సిఐ పరశురాం, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, విజయ్ చారి, పబ్బా ప్రకాష్, సంజయ్, మహేష్ యాదవ్, మహేందర్, కోటేశ్వర్ గౌడ్, సతీష్, సత్యనారాయణ, దక్కన్ మానవ సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన ధర్మాన్ని పరి రక్షించాలి

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి, జూన్ 22 (నిఘా న్యూస్):** భారతీయ సనాతన ధర్మం పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భగవద్గీత పటించాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జెడ్ రాగంపేట మోహన్ కృష్ణ రెసిడెన్సిలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక, అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ భగవద్గీత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా భగవద్గీత పుస్తకం నాగేంద్ర చౌదరి జ్యోతుల నెహ్రూకి అందజేసి ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు. అనంతరం నెహ్రూ చేతుల మీదుగా పలువురు హిందువులకు భగవద్గీత పుస్తకాలు అందజేశారు. నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాల చిత్రాలను తిలకించి అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాలు గో సంరక్షణ కార్యక్రమం గురించి తెలుసుకొని అభినందించారు, నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సనాతన ధర్మ,పరిరక్షణ కు, ధర్మ రక్షణ కోసం హిందువుల్లో చైతన్యం తేవడం కోసం చేసే కార్యక్రమం ,మనకి మతం లేదు, అంతా ఒకటే హిందూ మతం, అంటూ ప్రజలకు తెలియజేస్తూ అందరిని ధర్మ మార్గంలో నడవాలని సూచిస్తూ గోసరక్షణ కార్యక్రమం, ద్వారా గోవులను రక్షిస్తానని ,నాగేంద్ర చౌదరి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భరత్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బోధి రెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల శ్రీను, రెడ్డి సాయి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు వందల కోట్లతో మామిడి రైతులను ఆదుకుంటాం

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతి, జూన్ 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు-మ్యాంగోనగర్‌లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. కూటమి ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు సుమారు 200కోట్లు చెల్లించేందుకు సిద్ధపడిందని తెలియజేశారు. మామిడి రైతులు అధైర్య పడవద్దు,చివరి కిలో వరకు కిలోకు 4రూపాయలు అదనపు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు.మామిడి రైతుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించాం,అందులో భాగంగానే వ్యవసాయ శాఖ మంత్రి దామలచెరువుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.గుజ్జు పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి మరింత రేటు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాం చేస్తున్నామని చెప్పారు.ర్యాంపుల వద్ద ప్రత్యేక బృందాలను నియమించి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ, ఏపీఎం, ఇతర అధికారులను మ్యాంగోనగర్ లోనే ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. దామలచెరువు పంచాయతీ పరిధిలోని కుక్కలపల్లి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని వారు తెలపడంతో వెంటనే అధికారులతో మాట్లాడి కొత్త నీటి బోరుకు ప్రతిపాదనలు పంపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని'కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి






- పాలకుర్తి సిఐ జానకి రాం రెడ్డి
- సిద్దార్థ విద్యాలయంలో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**పాలకుర్తి, జూన్ 22 (నిఘా న్యూస్):** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయంలో ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల వ్యతిరేకత వారోత్సవాల యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐ జానకి రామ్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మినట్లు సరఫరా చేసినట్లు తెలిస్తే 1908 కు ఫోన్ చేసి తెలిపాలని వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. పిల్లలు అందరితో యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా ఎన్రోల్ కావడం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సోల్జర్ గా నమోదు చేయించారు. విద్యార్థినిలకు దిశ యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఎస్సై దూలం పవన్ కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరంలో వినిపించేటువంటి మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా పాలకుర్తిలో గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు 0యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారన్నారు. ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడదని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని తెలిపారు.ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు.డ్రగ్స్ వాడకం ఇతరులకు అవగాహన కల్పిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పద్మనాయక వెలమ సంఘం సర్వసభ్య సమావేశం

**కరీంనగర్, జూన్ 22 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని పద్మ నాయక వెలమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ముకరాంపురలోని పద్మ నాయక మినీ కళ్యాణ మండపంలో అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులు హాజరైయ్యారు. మొదటగా దివంగతులైన సభ్యులకు సంతాపము తెలియజేస్తూ మౌనం పాటించారు. అనంతరం వార్షిక నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం ఎజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. అనంతరం ప్రధాన హాలును ఎ/సి హాలుగా పునఃనిర్మాణము చేయుటకు సహకరించిన దాతలను సన్మానించారు. అదేవిధంగా ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం ముగుస్తున్నందున, హాల్ నిర్మాణం కొనసాగు తున్నందున మరో నాలుగు నెలలు పదవీ కాలం పొడిగించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు గంద్ర సంపత్ రావు,సంయుక్త కార్యదర్శి బోయినిపల్లి భూపతిరావు,కోశాధికారి నిమ్మనేని భీంరావు కార్య వర్గసభ్యులు జువ్వాడి అనిల్ రావు,వాలా శంకర్ రావు, చిట్నేని మోహన్ రావు సుంకిశాల సంపత్ రావు, జూపెల్లి మాధవరావు, చిట్నేని రఘురాం రావు, జోగినపల్లి రాజగోపాల్ రావు,పల్లేపాటి వేణుగోపాల్ రావు, అయిల్నేని సుధాకర్ రావు,గంద్ర మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కిరణ్ చిల్డ్రన్ హోం బాలికలకు బుక్స్ పంపిణీ

### సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో చేయూత



**హైదరాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):** సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆశా కిరణ్ చిల్డ్రన్ హోం విద్యార్థినీలకు వారి చదువుకు సంబంధించిన పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రి అందించారు. వీరికి చంచల్ గూడ జైలు ఎస్పీ శివ కుమార్ పర్యవేక్షణలో ఈ సంస్థ పనిచేస్తుంది. ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు డా. స్రవంతి, డా. శ్రీవాణి, ప్రగతి పాల్గొని విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సంస్థ నుండి బాలికలు, మహిళల రక్షణ కోసమే కాకుండా, చదువుకోవాలనుకునే చిన్నారులకు చేయూత ఇస్తున్నాం అన్నారు. బాలికల భద్రత కోసం ప్రతి ఒక్కరూ పాటుబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి రమేష్ బాబు, బత్తిని రాజేష్, నరేందర్ హోం నిర్వాకులు పాల్గొన్నారు.

## ఆలేరులో వికసిత్ భారత్ విజయ సంకల్ప సభ



**ఆలేరు, జూన్ 22 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ మండల శాఖలు వికసిత్ భారత్‌లో భాగంగా విజయ్ సంకల్ప సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని, జనాదరణ పొందు పరచాలని ప్రతి ఒక్క ప్రజలకు విన్నపం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలకు 50 శాతం వరకు ఉంటాయని అన్నారు . దేశానికి రాష్ట్రానికి నరేంద్ర మోడీ ఇలాంటి వాళ్ళ నాయకులు అవసరమని అన్నారు. రాష్ట్రాలు గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార్ స్వామి గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ కార్యక్రమం కన్వీనర్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్డెమాన్ నరేందర్ ప్రబారి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కమిటీ గారి కృష్ణ పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు సుంకరి సృజన్ గౌడ్ ఎలగల వెంకటేశ్ శేషత్వ అమరేందర్ ఉపాధ్యక్షుడు సుక్కరాజు సెక్రటరీ సదానందం పరమాని స్వామి గుర్రం శక్తి కేంద్రం ఇన్చార్జి వడ్డేపల్లి కిషన్ బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహుడు శ్రీనివాస్ సీనియర్ నాయకులు తోట మల్లయ్య ఎలగందల సురేష్ పగడాల రాంబాబు చిన్ని సిద్ధులు తోట భాస్కర్ కిర్రబోయిన పరశురాములు కొత్తపెల్లి శివ మండల సెక్రెటరీ బైరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**బోడుప్పల్, జూన్ 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ రెడ్డి కాలనీ లో సుమారు 16లక్షలతో సిసి రోడ్ల శంకుస్థాపన, 16డివిజన్‌లో 75లక్షల ప్రభుత్వ నిధులతో జరుగుతున్న స్ట్రాం డ్రైనేజీ పనులను మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,15 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గం, 16 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.





శంషాబాద్ తదితర ప్రాంతాలలో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించిన అపర్ణ ఆల్టీఎస్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులు, న్యాయవాది పందెం దామోదర్ రెడ్డి తదితరులు.

– శంషాబాద్, జూన్ 22 (నిఘా న్యూస్):

# పట్టపగలే మందు కొడుతున్న
# ఉపాధి హామీ అసిస్టెంట్లు

- ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన విందులో పాల్గొన్న టెక్నికల్ సిబ్బంది
- యంత్రాలతో పని చేయించి ఉపాధి కూలీల పేర్లు రాసిన వైనం
- అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే పార్టీ ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**కొలిమిగుండ్ల, జూన్22 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో ఉన్న ఒక తోటలో గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ సమీపంలో ఇటీవల యంత్రాలతో ఉపాధి హామీ పనులను చేసి కూలీలు చేసినట్లు చూపించి అధికారులను బురిడీ కొట్టించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాల్సిన ఉద్యోగులు పనివేళల్లోనే విందులో పాల్గొని మద్యం సేవించి ఉపాధి పనుల్లో అక్రమాలను చర్చించుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామ సమీపంలో ఉన్న ఒక తోటలో జరిగింది. ఇందులో టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ కంప్యూటర్ ఆపరేటర్లతోపాటు ఇంకా పలు గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. విందులో మద్యం కూడా ఉంచారు. పనివేళల్లో ఉద్యోగులు మధ్యాహ్నం విందులో పాల్గొన్నారు అని విషయం అధికారుల దృష్టికి వెళ్లిన వారిపై చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఉపాధి హామీ ఉద్యోగులు ఉద్యోగం చేసుకుంటూ పని చేయమంటే విందులో పాల్గొని మద్యం సేవించడం ఎంతవరకు సమంజసం అని ఆయా గ్రామాల ప్రజల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధి హామీ పథకం పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆయా గ్రామాల ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్న పై స్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొలిమిగుండ్ల మండలంలోని ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, పట్టపగలే ఉపాధి హామీ ఉద్యోగులు మందు సేవిస్తుంటే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన విందులో పాల్గొన్న ఉద్యోగులపై విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని కొలిమిగుండ్ల ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ప్రశ్నించినోళ్లను గెంటేయిస్తున్న కార్పొరేట్ పాఠశాలలు



**కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**
**నేషనల్ యాంటీ కరప్షన్ ఏపీ ఇంచార్జ్ ఈరన్న డిమాండ్**

**ఎమ్మిగనూరు, జూన్22 (నిఘా న్యూస్):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు దోపిడీ జరుగుతున్న విద్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే ఎదురు దాడులు చేస్తున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. నర్సరీ ఫీజు ఒక ప్రైవేటు పాఠశాలలో 30 వేల అడ్మిషన్ ఫీజు పదివేలు తీసుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. విద్యను వ్యాపారంగా చేసి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో దండుకుంటున్న విద్య అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రన్నారు. కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు విషయమై అడిగితే మీ ఇష్టం వచ్చిన వాళ్ళు చెప్పుకోండి మా ఫీజు ఇంతే దీనికి ఏం చేయలేం అంటూ సమాధానం ఇస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వము నిర్ణయించిన ఫీజు పట్టికను కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదు ఈ విషయమై విద్య అధికారులకు అనేక విద్యార్థి సంఘాలు విన్నవించుకున్న విద్య అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం హాస్యాస్పదం అన్నారు. గత వారంలో జరిగిన ఓ సంఘటన ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాన్ని శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థ బయటికి నెట్టడం చూస్తూ ఉంటే మనము ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ఆశ్చర్యమేస్తుంద న్నారు. ఫీజుల విషయములో విద్య అధికారులు నోరు మెదపక పోవడంపై పలు అనుమానాలు ఉన్నాయి.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**కొలిమిగుండ్ల జూన్ 22 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ కు పిలిపించి సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లు గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని సిఐ రమేష్ బాబు వారికి సూచించారు. కొలిమిగుండ్ల మండలంలోని ఆయా గ్రామాలలో రౌడీషీటర్లు గొడవలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ బాబు వారిని హెచ్చరించారు. రౌడీ షీటర్ల పై పోలీసులు నిరంతరం నిఘా ఉంచామని సీఐ రమేష్ బాబు అన్నారు.

# అమ్మకానికి పెట్టిన... పంచాయితీ భవనంపై వార్డ్ ఆఫీసు బోర్డు

**ప్రభుత్వం బోర్డుతో సరిపెట్టకుండా కార్యకలాపాలను ప్రారంభించాలని వినతి**






అమ్మకానికి సిద్ధమైన పంచాయతీ భవనం

- పంచాయతీ భవనాన్ని కాపాడాలి
- మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Ro
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@
kalam nigha 20-06-2025 Page 8 20 Jun 2025
https://epaper.kalamnigha.in/clip/71779

నిఘా ఎఫెక్ట్..

**కరీంనగర్‌రూరల్, జూన్ 22 (నిఘా న్యూస్):** బొమ్మకల్ గ్రామంలోని పంచాయతీ భవనం సమస్యపై "నిఘా న్యూస్" ఇటీవల ప్రచురించిన కథనానికి ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. పంచాయతీ నిధులతో నిర్మించబడ్డ, రిజిస్ట్రేషన్ లేక పాడుబడుతున్న భవనాన్ని ఇటీవల మున్సిపల్ అధికారులు వార్డు ఆఫీసుగా గుర్తిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. ఇది "నిఘా ఎఫెక్ట్"గా గ్రామస్థులు అభివర్ణిస్తున్నారు. ఈ భవనాన్ని గతంలో మస్కాన్ బిల్డర్స్ లేఅవుట్ లో భాగంగా గ్రామపంచాయతీకి కేటాయించిన నేపథ్యంలో, ప్రభుత్వం నిధులతో మూడు స్లాబులు నిర్మించడం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఆ భూమి గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ పేరిట రిజిస్ట్రేషన్ కాని పరిస్థితుల్లో ఉండటంతో, కొంతమంది దానిని వ్యక్తిగతంగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని నిఘా కథనం వెలుగులోకి తీసుకువచ్చింది.
న్యూస్ వచ్చిన తరువాత మున్సిపల్ అధికారులు భవనంపై వార్డు ఆఫీస్ %-% బొమ్మకల్" అనే బోర్డు ఏర్పాటు చేశారు. ఇది గ్రామస్థుల డిమాండ్లకు తొలి స్పందనగా నిలిచింది. అయితే కేవలం బోర్డు పెట్టడమే కాకుండా, భవనాన్ని పూర్తిస్థాయి కార్యాలయంగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. భవనం చట్టబద్ధతకు ముద్ర వేయాలంటే స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ పేరిట రిజిస్ట్రేషన్ చేయడం అవసరం. దీని కోసం చర్యలు చేపట్టాలని గ్రామస్థులు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లకుండా మున్సిపల్ పరిపాలనలోనే కొనసాగించాలని వారు పట్టుబడుతున్నారు. నిఘా ఎఫెక్ట్ ఫలితంగా ఒక పునాదిగా భావించి, అధికార యంత్రాంగం త్వరితగతిన స్పందించి చట్టబద్ధంగా భవిష్యత్ కట్టడాలను చేపట్టాలని ప్రజలు కోరారు.






# అంబర్ పేట చౌరస్తాలో పార్కు ఏర్పాటుకు ప్రణాళిక

- మాజీ ఎంపీ వి.హనుమంతరావు చొరువతో పనులకు శ్రీకారం
- టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభం

**అంబర్‌పేట, జూన్ 22(నిఘా న్యూస్):** అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తా అంటేనే అంబర్ పేటకు ఒక బ్రాండ్ నేమ్. అంబర్ పేట లో నిర్మించిన ఫ్లై ఓవర్ వల్ల ఈ చౌరస్తా కొద్ది రోజులు కళావిహీనంగా తయారయింది. ఇటీవల ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభోత్సవం కూడా జరిగింది. దీంతోపాటు ఈ చౌరస్తాలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ప్రోత్బలంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చౌరస్తాలో బీటీ రోడ్లు వేసి అందంగా తీర్చిదిద్దారు. అలాగే పక్కన కొంత స్థలం మిగిలి ఉంది. ఫ్లై ఓవర్ నిర్మాణ సమయంలో ప్రభుత్వం ఆ స్థలాన్ని డబ్బులు ఇచ్చి స్వాధీనం చేసుకుంది. ప్రస్తుత మా స్థలం ఖాళీగా ఉండడంతో అక్కడ ఒక అందమైన పార్కును నిర్మిస్తే బాగుంటుందని విహెచ్ ఆలోచన చేశారు. దానికి అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులను పిలిపించి ఆయన రెండు మూడు రకాల డిజైన్లను తయారు చేయించారు. అందులో ప్రస్తుతం ఒక డిజైన్ ను ఎంపిక చేశారు. ఆ డిజైన్ ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్ ప్రక్రియకు వెళ్లాల్సి ఉంది. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. స్థానిక ప్రజల కోరిక మేరకు ఇక్కడ ఒక అందమైన పార్క్ ను ఏర్పాటు చేసేందుకు వీహెచ్ చొరవ తీసుకున్నారని టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.


# జోరుగా కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ విక్రయాలు

- నాణ్యతలేని ప్రమాదకర రసాయనాలతో తయారీ
- ఈస్ట్ జోన్ పరిధిలో జోరుగా కల్తీ దందా
- సమాచారం ఉన్నా పట్టించుకోని ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు



**అంబర్‌పేట్, జూన్ 22(నిఘా న్యూస్):** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ లోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో కొందరు గుట్టు చప్పుడు కాకుండా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారుచేసి బహిరంగ మార్కెట్లో జోరుగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయ్యి. ప్రమాదకర రసాయనాలైన టైటానిక్ డయాక్సైడ్, మోనో సిట్రిట్, సింథటిక్ కెమికల్స్ కలిపి అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. తక్కువ ధరలకు కాలం చెల్లిన నాణ్యతలేని అల్లం వెల్లుల్లి తీసుకువచ్చి ప్రమాదకర రసాయనాలు కలిపి అందమైన డబ్బాలలో ప్యాక్ చేసి వీరు కస్టమర్లకు అంటగడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మూసీ పరివాహక ప్రాంతాలలో సదరు వ్యక్తులు గోడౌన్లను అద్దెకు తీసుకుని అపరిశుభ్రమైన వాతావరణంలో ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా తయారుచేసిన కల్తీ అల్లం వెల్లుల్లిని నల్లకుంట శంకర్ మట్ మార్కెట్,గోల్నాక వెజిటేబుల్ మార్కెట్, అంబర్ పేట గాంధీ బొమ్మ, అఫ్జల్ గంజ్,సిద్దిఅంబర్ బజార్, బేగంబజార్, సుల్తాన్ బజార్, చిలుకల గూడా, వారాసిగూడ, నారాయణగూడ విట్టల్ వాడి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లోని చిన్న చిన్న కిరాణా షాపులలోను ఈ కల్తీ వెల్లుల్లి పేస్టు విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసింది.
అందమైన రంగురంగుల డబ్బాలలో ఈ పేస్టును ప్యాక్ చేసి వాటికి పేర్లు పెట్టి వ్యాపారులు వీటిని కిరాణా షాపుల ద్వారా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నాణ్యతలేని రసాయనాలు కలిపిన కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తిని ప్రజలు రోగాల బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్తీ అల్లం వెల్లుల్లి విక్రయాలపై ఈస్ట్ టాస్క్ ఫోర్స్, స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం ఉన్నా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు జరుగుతున్న, ఈస్ట్ జోన్ లో మాత్రం అలాంటి చర్యలేవి చేపట్టడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కల్తీ అల్లం వెల్లుల్లి తయారీ దారులు, విక్రయదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 22 (నిఘా న్యూస్):** రోడ్డు దాటుతున్న మహిళలను బైకు ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంజు కుమారి(35), భర్త సులోచన, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఇనాంగూడా గ్రామ పరిధి యశోద నగర్ కాలనీలో నివాసం ఉంటుంది. కాగా ఆదివారం రాత్రి సుమారు 08 గంటల ప్రాంతంలో మంజు కుమారి రోడ్డు దాటుతుండగా పనగంటి యశ్వంత్ రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ (ఏపీ 40 ఈ పి 0207) పై యశోద నగర్ కమాన్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తూ బైక్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న మంజు కుమారిని డీ కొట్టాడు. ఈ ఘటనలో మంజు కుమారికి తలకు ఇతర భాగాలకు రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదవారి ఆదాయంలో...
# విద్య వైద్యానికే 85శాతం ఖర్చు

- ఉచిత విద్య, వైద్యం అందించే దమ్ము ధైర్యం బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందా
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్




**వలిగొండ, జూన్ 22(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్య,వైద్యాన్ని అందించే దమ్ము ధైర్యం కేంద్ర బిజెపి, రాష్ట్ర కాంగ్రెస్ పాలకులకు ఉందా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు. శనివారం రాత్రి వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో అమరజీవి వేముల మహేందర్ నాల్గవ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సిపిఎం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో ఉచిత వైద్యం ఉచిత విద్య అందిస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత విద్యా వైద్యాన్ని అందించగలరా అని ప్రశ్నించారు దేశంలో రాష్ట్రంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు విద్యా వైద్యానికి వారి సంపాదనలో 85 శాతం ఖర్చు చేస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు దీంతో వారు అప్పులు చేసి విద్య వైద్యాన్ని పొందాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వం ప్రభుత్వ విద్య, వైద్యాన్ని నామమాత్రంగా అమలు చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని అన్నారు. పేదలు నాణ్యమైన విద్యను,వైద్యాన్ని ఎందుకు అందుకోలేక పోతున్నారో దీనికి కారకులు ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నుండి దేశంలో కాంగ్రెస్, బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీలు పరిపాలించాయి కదా నేటికీ ఎందుకు ఉచిత వైద్యం విద్యను అందించలేక పోయారు. సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలో భారతదేశం నాలుగో స్థానంలో అభివృద్ధి చెందిందని పదేపదే ఏ రకంగా అంటున్నారో దేశంలో పేదరికం లేదా పేదరికం లేకుండా నిర్మూలిస్తామని ప్రకటించగలరా అంటూ ప్రశ్నించారు. అందుకే వేముల మహేందర్ ప్రజా నాయకునిగా, ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసి అనేక భూమి కూలి పోరాటాలు నిర్వహించారని వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ సుమారు 33 సంవత్సరాలపాటు సిపిఎం పార్టీ వివిధ ప్రజా సంఘాల్లో నాయకునిగా పనిచేసి అనేక ప్రజా సమస్యలను పరిష్కారం చేశారని గుర్తు చేశారు. అనేక గ్రామాల్లో భూమిలేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెన్షన్లు,రేషన్ కార్డులతో పాటు కూలీలకు కూలి పెంచాలని అనేక పోరాటాలు నిర్వహించారని మండల పరిషత్ వైస్ ఎంపీపీ గా పనిచేసి మండల ప్రజల ఆదరాభిమానాలను చురగొన్న వ్యక్తిగా గొప్ప పేరు తెచ్చుకున్నారని, చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను వదల కుండా కడవరకు మోసిన ఆయన ఆదర్శాన్ని, స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాలంటే వారు నడిచిన బాటలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ పేదలు, కూలీలు కష్టజీవుల పక్షాన నిలబడాలని అదే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, దొడ్డి బిక్షపతి,శాఖ సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ సహాయ కార్యదర్శి మారబోయిన నరసింహ, మాజీ ఎంపీటీసీ బుగ్గ అయిలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఫైళ్ళ వీరారెడ్డి, మాజీ డైరెక్టర్ వడ్డమాని వెంకటయ్య,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు వడ్డెమాని మధు, బుగ్గ ఉదయ్,వేముల జ్యోతిబస్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com